క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక

దుగ్గొండి : మండలంలోని మహ్మదాపురంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బొడిగె రవి, ఉపాధ్యక్షుడిగా చిప్పరి కొమ్మాలు, ప్రధాన కార్యదర్శిగా కానుగుల స్వామి, సహాయ కార్యదర్శిగా వై.కుమారస్వామి, కోశాధికారిగా చొప్పరి రవి, షిరిడి చిట్టి, కుమారస్వామి, చిరంజీవి, గురుమూర్తి, సమ్మయ్య, సురేష్, బొడిగె సుధాకర్ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొంరయ్య వ్యవహరించారు.

నియామకం

పర్వతగిరి : మండలంలోని చింతనెక్కొండ గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా చెవుల పెల్లి సంతోష్‌కుమార్‌ను నియమిస్తూ పార్టీ మండల అధ్యక్షుడు కట్ల వీరభద్రయ్య ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సంతోష్‌కుమార్ మాట్లాడుతూ టీడీపీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు.

ఆర్థికసాయం



సంగెం : మండలంలోని గవిచర్ల గ్రామానికి చెందిన సూత్రపు సతీష్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. స్నేహితులు, తీగరాజుపల్లి గ్రామస్తులు కలిసి జమ చేసిన రూ.52 వేల నగదును ఆదివారం సతీష్ భార్య, పిల్లలకు అందించారు. ఈ కార్యక్రమంలో ఉప్పునూతుల బద్రి, బలభద్ర రమేష్, మొదెపు సతీష్, రావుల అశోక్, సామల రమేష్, ఎండి. రఫీ, గుగులోత్ దేవిలాల్, ఇటికాల సురేష్, రాయపురం కృష్ణమూర్తి, హంస సతీష్, అశోక్, బందెల మల్లేష్, ఇటికాల శ్రీధర్ పాల్గొన్నారు.

నోట్‌బుక్స్ పంపిణీ

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ నగరం 16వ డివిజన్ ధర్మారంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు గోపాల నవీన్‌రాజు పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం ఆయన అభిమానులు జెడ్పీ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా నోట్‌పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు.

ఆహార పొట్లాలు..

గ్రేటర్ వరంగల్ నగరం 16వ డివిజన్ ధర్మారం గ్రామానికి చెందిన మాలమహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం రాంకుమార్ తన పుట్టిన రోజు సందర్భంగా వరంగల్ నగరంలోని హెడ్ పోస్టాఫీస్, బస్టాండ్ ప్రాంతంలో యాచకులకు ఆహార పొట్లాలను అందించారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నల్లబెల్లి : మండలంలోని ముచ్చింపుల గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎంపీపీ ఊడుగుల సునీత ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు గందె శ్రీనివాస్ గుప్తా, మామిండ్ల మోహన్ రెడ్డి, సర్పంచ్‌లు బొట్ల సువర్ణ, ఊరటి అమరేందర్, నాయకులు పులి సంతోష్ కుమార్, బోనగాని మోహన్, ధర్మారం సాంబయ్య, బత్తి కుమారస్వామి, కక్కెర్ల సురేష్, చేరాలు, స్వామి, సాంబయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

చిత్రపటం బహూకరణ



ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి చిత్రపటం బహూకరిస్తున్న ఎంఎస్పీ ప్రతినిధులు

నర్సంపేట : నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎంఎస్పీ ప్రతినిధులు, డీపీఆర్పీఎస్ ఉద్యమ ప్రతినిధులు ఆదివారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ఎమ్మెల్యే దంపతుల చిత్రపటం బహూకరించారు. మహాజన సోషలిస్టు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కల్లెపల్లి ప్రణయ్‌దీప్, డీపీఆర్పీఎస్ జాతీయ అధ్యక్షుడు అందె రవి, తడుగుల విజయ్, కట్ల రాజశేఖర్, కదిర అనిత, కవిత, మమత, ఆరోగ్యమ్మ, రాజు, మాదాసి బాబు, నిరంజన్, నారాయణ, సుధాకర్, అక్బర్ పాల్గొన్నారు.

జన్మదిన వేడుకలు

నర్సంపేట : మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత, రాష్ట్ర గొర్రెలు, మేకల పెంపకందారుల సంస్థ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజుయాదవ్, కుడా చైర్మన్ సంగమరెడ్డి సుందర్‌రాజ్ జన్మదిన వేడుకలను పట్టణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్‌లో 13వ వార్డు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, శ్రీకృష్ణ గొర్రెల పెంపకదారుల సంస్థ అధ్యక్షుడు ఆబోతు రాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు.

కలగానే ‘వారధి’ పనులు

- పాకాల వాగుపై వంతెన నిర్మాణమెప్పుడో..
- చిగురించిన ఆశలు.. అడియాశలు అవుతాయా?
- ఇబ్బందిపడుతున్న మండలాల ప్రజలు



వాగుపై వంతెన నిర్మించాల్సిన ప్రదేశం

చెన్నారావుపేట : పాకాల వాగుపై చెక్‌డ్యాంతో పాటు వంతెన(వారధి) నిర్మాణ పనులు కలగానే మిగులనుందా.. రెండు మండలాల ప్రజల శ్రేయస్సు కోసం ఉపయోగపడే విధంగా పాకాల వాగుపై వంతెన నిర్మించాల్సి అవశ్యకత ఉందని నిండు అసెంబ్లీ సమావేశాల్లో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లాడు.అయినా పనులు ప్రారంభం కాకపోవడంతో ఇక వంతెనా కలగానే మిగులుతుందని ఆవేదన చెందుతున్నారు..

నివేదికలు పేపర్లకే పరిమితమా..

అధికారులు, ప్రజాప్రతినిధులు పలుమార్లు నివేదికలు తయారు చేసిన పేపర్లకు పరిమితమయ్యాయి. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మన ఊరు–మన జిల్లా, మన జిల్లా–మన ప్రణాళిక పేరుతో అభివృద్ధికి పనులకు నివేదికలు తయారు చేయించారు. నర్సంపేటకు మంత్రి హరీశ్‌రావు వచ్చినప్పుడు మంత్రి దృష్టికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తీసుకెళ్లారు. చెక్‌డ్యాంతో పాటు వంతెన నిర్మించడానికి అధికారులతో సర్వే చేయించారు. నిధులు కూడా మంజూరు అయి టెండర్ పిలిస్తే పనులు ప్రారంభం చేస్తామన్నారు. అసెంబ్లీలో సీఎం దృష్టికి తీసుకెళ్లిన పనులు ప్రారంభం కాలేదు.

రైతుల కష్టాలు తొలుగుతాయి..

చెన్నారావుపేట–ఖానాపురం మండలాలను వేరు చేస్తు పాకాల వాగు ప్రవహిస్తోంది. వాగు అవతల ఖానాపురం మండలం రంగాపురం శివారులో చెన్నారావుపేట రైతులు సుమారుగా 700కు పైగా ఆయకట్టును సాగుచేస్తున్నారు. ఆయకట్టు మొత్తం పాకాల చెరువు, తుంగభందం, మాటు వీరారం కాల్వల ద్వారా సాగవుతోంది. మండలానికి చెందిన పలు గ్రామాల రైతులు ప్రతియేడు పంటలు సాగు చేయడానికి వాగు దాటాల్సి వస్తుంది. ఖానాపురం మండలంలోని రంగాపురం, రాగంపేట, కొత్తూరు గ్రామాల రైతులు చెన్నారావుపేట పీఏసీఎస్‌లో సభ్యులుగా ఉన్నారు. వీరు వానాకాలం, యాసంగి సీజన్‌లో రుణాలు, ఎరువుల కోసం వస్తుంటారు. వర్షాకాలంలో వాగు దాటాలంటే రైతులు, గీతకార్మికులు, కూలీలు, అవస్థలు పడుతున్నారు.

‘పెద్ద’న్న గట్టిగా అనుకుంటే ఐతది..

ఎన్నో ఏళ్లుగా నిరీక్షిస్తున్న ప్రజల కోరిక పెద్దన్న గట్టిగా అనుకుంటే ఐతది అనేది అందరి నోటమాట. ఎందుకంటే ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సీఎం కేసీఆర్‌కు అత్యంత ఆప్తుడు. మార్చిలో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఖానాపురం, చెన్నారావుపేట మండలాలను కలుపుతూ నిర్మించ తలపెట్టిన వంతెన నివేదిక ఫైలు పెండింగ్‌లో ఉందని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకు వెళ్లారు. దీంతో ఆయా మండలాల ప్రజలు, రైతుల ఆశలు చిగురించాయి. ఎమ్మెల్యే పెద్ది పట్టువిడువని విక్రమార్కుడిలా పట్టుపట్టి వంతెన నిర్మిస్తే రైతుల గుండెల్లో చిరస్మరణీయుడిగా నిలిచిపోతాడు.

ఇబ్బంది పడుతున్నాం..



పాకాల వాగుపై వంతెన నిర్మించడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సర్వేలు, నివేదికలు తయారు చేసుడే సరిపోతాంది. కానీ పనులు ప్రారంభం కావడం లేదు. ఎన్నో సంవత్సరాలుగా రైతులు, ప్రజలు, తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. వర్షాకాలంలో వాగు పొంగినపుడు, పాకాల సరస్సులో నీటి విడుదల చేసినపుడు ఇబ్బందులు తప్పడం లేదు. వంతెన నిర్మించి ప్రజల కష్టాల తీర్చాలి.

\- కాటి రాంబాబు, గ్రామస్తుడు

మా కష్టాలు తీర్చాలి



వాగు అవతల పొలం పనులకు వెళ్లడానికి రెండు కిలోమీటర్ల వెళ్లాల్సిన దూరం, వర్షాలు పడినపుడు, పాకాల నీటిని విడుదల చేసినప్పుడు 15 కిలోమీటర్లు దూరం ప్రయాణం చేయాల్సి వస్తుంది. దీంతో కూలీలను తీసుకెళ్లడానికి, ఎరువులు తీసుకెళ్లడానికి అదనపు భారం పడుతుంది. వంతెన నిర్మించి ఎమ్మెల్యే పెద్ది మా కష్టాలు తీర్చాలి.

\- కందకట్ల సాంబయ్య, రైతు

‘కాంగ్రెస్ అధికారంలోకి రావడం తథ్యం’



కేక్ కట్ చేస్తున్న సౌజన్య, కాంగ్రెస్ నాయకులు

గీసుకొండ : రానున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, గీసుకొండ ఎంపీపీ బీమగాని సౌజన్య అన్నారు. ఆదివారం మండలంలోని కొనాయమాకుల బస్టాండ్ వద్ద నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఆమె మాట్లాడారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు.పార్వతమ్మ, ప్రధాన కార్యదర్శి కూచన రవళి రెడ్డి, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షులు దేవేందర్‌రావు, జిల్లా నాయకులు చాడ కొమురారెడ్డి, మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు శ్రీలత, నాయకులు అశోక్‌రెడ్డి, స్పందన, కాగిత బిక్షపతి, రహీం, ఆకుల స్రవంతి, మాజీ సర్పంచ్ తుమ్మనపెల్లి శ్రీనివాస్, కరుణాకర్, నల్ల సురేశ్‌బాబు పాల్గొన్నారు.

చెన్నారావుపేట తొలి ఎంపీపీ మృతి



రాజేశ్వర్‌రావు (ఫైల్)

చెన్నారావుపేట : అనారోగ్యంతో చెన్నారావుపేట మండల తొలి ఎంపీపీ(మాజీ) మృతి చెందాడు. మండలంలోని మగ్దుంపురం గ్రామానికి చెందిన అర్శనపల్లి రాజేశ్వర్‌రావు(87) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో హన్మకొండలో తన కుమారుడు వద్ద ఉంటున్న రాజేశ్వర్‌రావు శనివారం రాత్రి మృతి చెందాడు .మృతి విషయం తెలుసుకున్న రెడ్డి సంక్షేమ సంఘం జేఏసీ కార్యదర్శి గోపు జైపాల్‌రెడ్డి, నర్సంపేట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, చెన్నారావుపేట సొసైటీ మాజీ చైర్మన్ రాదారపు సాంబరెడ్డి, సిద్దార్థ విద్యా సంస్థల చైర్మన్ కంది గోపాల్‌రెడ్డి నివాళులర్పించి మాట్లాడారు. రాజేశ్వర్‌రావు 1984లో మండల పరిషత్ ఆవిర్భవించిన తొలిసారిగా ఎంపీపీఐ యూ నుంచి ఎంపీపీగా ఎన్నికయ్యాడు. అంతకు ముందే రాజేశ్వర్‌రావు చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా పనిచేశారన్నారు. అంతేగాక మగ్దుంపురం గ్రామానికి సుమారు 30 సంవత్సరాలుగా సర్పంచ్‌గా పనిచేశారన్నారు. వీటితో పాటు శ్రీ రామ రైతువిత్తన పరపతి సంఘానికి బాధ్యుడిగా పనిచేశారన్నారు. భారతీయ పురుషుల పొదుపు సంఘానికి స్థలాన్ని ఉచితంగా అందించాడన్నారు. రాజకీయాల్లో ఉంటునే పేద ప్రజల సంక్షేమానికి ఎంతో కృషి చేశాడన్నారు. రాజేశ్వర్‌రావు మృతి బాధకరమన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంపీజే బాధ్యులు

నర్సంపేట : ఇళ్లు, వృద్ధాశ్రమాల్లో నివసించే వృద్ధులను తరచూ కలుస్తూ వారికి ప్రాతినిధ్యం వహించి, వారి సమస్యలను పరిష్కరించడమే మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్(ఎంపీజే) ముఖ్య ఉద్దేశమని ఎంపీజే డివిజన్ అధ్యక్షుడు షేక్ జావిద్ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని కార్యాలయంలో ఆదివారం 2023 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మహమ్మద్ సిరాజ్, సంధాని, అయుం, సలీం, రబ్బాని, ఆఫీస్ పాల్గొన్నారు.

పేదలకు వరం సీఎంఆర్ఎఫ్



చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట : పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరంలా మారిందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం నియోజకవర్గానికి చెందిన 68మంది లబ్ధిదారులకు రూ.36లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన నాటి నుంచి సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న ప్రతి దరఖాస్తుకు ఆర్థిక సాయం అందించిన ఘనత ఒక్క కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనికిషన్, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఆర్ఎస్ఎస్ కన్వీనర్లు, ఇతర ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.అలాగే నర్సంపేట మండలం జీజీఆర్ పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త తుత్తురు బసవరాజం రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఆయన కుటుంబ సభ్యులకు రూ.2లక్షల విలువైన పార్టీ ప్రమాద బీమా చెక్కును అందజేశారు. పార్టీ పరంగా కార్యకర్తల సంక్షేమ విషయంలో కార్యకర్తలు సభ్యత్వం తీసుకున్న వారు ప్రమాదవశాత్త మృతి చెందితే వారికి రూ.2లక్షల ఇన్సూరెన్స్ చెల్లించడంలో బీఆర్ఎస్ పార్టీ భారతదేశంలోనే ముందు వరుసలో ఉందన్నారు.

పనులు పూర్తి చేయాలి

పరకాల : పరకాల నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న పెండింగ్ పనులన్ని ఈ ఏడాది మార్చి మాసం కల్లా పూర్తి చేయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు మొలుగూరి బిక్షపతి కోరారు. లేని పక్షంలో బీజేపీ పక్షాన పోరాటాలు కొనసాగుతాయన్నారు. పరకాల మండలం కామారెడ్డి పల్లె గ్రామానికి చెందిన బీఎస్పీ, కాంగ్రెస్, టీఆర్ఎస్ కార్యకర్తలు మొలుగూరి భిక్షపతి సమక్షంలో బీజేపీలో చేరారు. పరకాలలోని తన నివాసంలో ఆదివారం పార్టీ కండువాలు ఆహ్వానించారు. కాంట్రాక్ట్ పనులకే పరమితమైన ఎమ్మెల్యే పట్ల ప్రజలలో, కార్యకర్తలలో రోజు రోజుకు విశ్వాసం పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధిపై చర్చకు రావాలి



సమావేశంలో మాట్లాడుతున్న రాము

దామెర : ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దామెర మండలానికి చేసిన అభివృద్ధిపై చర్చకు రావాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గండు రాము బీజేపీ నాయకులకు ఆదివారం సవాల్ విసిరారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరకాల అభివృద్ధి ప్రదాత చల్లా ధర్మారెడ్డిపై అవాక్కులు, చెవాక్కులు పేలితే ఊరుకునేదిలేదని అన్నారు. పులుకుర్తి రైతుల ఆవేదనను అర్థంచేసుకున్న ఎమ్మెల్యే రోడ్డును మంజూరు చేస్తే, నిరాధారమైన ఆరోపనలు చేయడం మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతికి తగదని వెల్లడించారు. సమావేశంలో ఎంపీపీ కాగితాల శంకర్, వైస్ ఎంపీపీ ఎండీ. జాకిర్‌అలీ, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు పోలం కృపాకర్ రెడ్డి, దళితబంధు చైర్మన్ గరిగె క్రిష్ణమూర్తి, నాయకులు శంకర్, మల్లయ్య, బత్తిని రాజు, ప్రసాద్, హింగె బాబురావు, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి ఆలయంలో పడిపూజ



పూజలు నిర్వహిస్తున్న ప్రకాశ్‌రెడ్డి దంపతులు



సంగెం: గవిచర్లలో..



రాయపర్తిలో..

నర్సంపేట : శ్రీధర్మశాస్తా అయ్యప్పస్వామి ఆలయంలో ఆలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌రజనిగుప్తా ఆధ్వర్యంలో పుష్పాభిషేక పడిపూజ మహోత్సవం ఆదివారం నిర్వహించారు. పడిపూజ దాత నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు రేవూరి ప్రకాశ్‌రెడ్డి సునంద దంపతులు అయ్యప్పస్వామికి పూజలు నిర్వహించారు. దాతృత్వంలో పడిపూజ నిర్వాహకులు బ్రహ్మశ్రీ సి.వెంకటేశర్లుశర్మ పూజా నిర్వహణలో అలయ ప్రాంగణంలో స్వామి వారి బంగారు పూత 18మెట్ల వేదిక ముందు 18కలశాలతో గంగా పూజలతో జ్యోతి ప్రజ్వలనతో

రాయపర్తి : మండలంలోని పెర్కవేడు గ్రామానికి చెందిన అయ్యప్ప మాలధరించిన స్వాములు ఆదివారం శబరిమలకు తరలి వెళ్లినట్లు మంగిశెట్టి రాజుగురుస్వామి తెలిపారు.

సంగెం : మండలంలోని గవిచర్ల శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో అయ్యప్పస్వాములు ఆదివారం ఇరుముడిధారణ నిర్వహించారు. అనంతరం స్వాములు శబరిమల యాత్రకు బయలుదేరి వెళ్లారు. కొంతం యాదగిరి గురుస్వామి దొనికెల శ్రీదర్, శ్రీకాంత్, ఆగపాటి శ్రీను, గుళ్లపల్లి రాజు, గుండు సాయితేజ, గోపగాని శ్రీను, దొనికెల శ్రీనివాస్, రంజిత్, తదితర స్వాములు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



వర్ధన్నపేట: క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న వెలమ సంఘం పెద్దలు



గీసుకొండలో..

వర్ధన్నపేట : మండలంలోని ఇల్లంద శివారు ఓ గార్డెన్స్‌లో వెలమ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు ఎర్రబెల్లి వరదరాజేశ్వర్‌రావు, అధ్యక్షుడు బోయినపెల్లి దేవేందర్‌రావు 2023క్యాలెండర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెలమ సంఘం ఆధ్వర్యంలో సామాజిక కార్యక్రమాలు చేపట్టి సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో అల్లమనేని మోహన్‌రావు, గుజ్జ సోమేశ్వర్‌రావు, పిన్నింటి వెంకటేశ్వర్‌రావు, గుజ్జ శ్రీధర్‌రావు, కోదాటి దేవేందర్‌రావు సభ్యులు పాల్గొన్నారు.

న్యాయవాదుల క్యాలెండర్..

గీసుకొండ : మండలంలోని శాయంపేట హవేలికి చెందిన న్యాయవాదులు కొంగర పూర్ణచందర్, రవళి రూపొందించిన నూతన సంవత్సర–2023 క్యాలండర్‌ను పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హన్మకొండలోని తన నివాసంలో ఆదివారం ఎమ్మెల్యే ఆవిష్కరించారు.

నూతన సంవత్సర వేడుకలు



సంగెం: తిమ్మాపురంలో ముగ్గు వేస్తున్న బాలిక



నెక్కొండ: కేక్ కట్ చేస్తున్న కరస్పాండెంట్ చల్లా నాగార్జున్‌రెడ్డి, విద్యార్థులు



చెన్నారావుపేట: చర్చిలో..



చెన్నారావుపేటలో..



ఖానాపురంలో..

జిల్లా వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. 2023 నూతన సంవత్సరంలోకి అడుగిడగానే శనివారం అర్ధరాత్రి యువకులు, పిల్లలు, పెద్దలు ఇళ్ల నుంచి బయటకు వచ్చి కేరింతలు కొడుతూ నినాదాలతో హోరెత్తించారు. కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. ఆదివారం ఉదయం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దేవాలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు.

\- సాక్షి నెట్‌వర్క్



ఖానాపురం: కేక్‌కట్ చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



పర్వతగిరి: పూజలు నిర్వహిస్తున్న విద్యార్థినులు



దుగ్గొండిలో.. భవన నిర్మాణ కార్మికులు



రాయపర్తి: మండల పరిషత్ కార్యాలయంలో..

కఠిన చర్యలు తీసుకోవాలి



చిరిగిన కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీ

నర్సంపేట : పట్టణ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలను శనివారం రాత్రి చింపి వేసిన వారిని సీసీ పుటేజీల ద్వారా గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు నర్సంపేట పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్, నాయకులు ములుకల సాంబయ్య, వేముల సారంగంగౌడ్, దండెం రతన్‌కుమార్, యూత్ నాయకులు ఉత్తంకుమార్, తదితరులు పాల్గొన్నారు.